తపాలా సేవలను విస్తరిస్తున్నాం



- సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకొని ముందుకు పోతున్నాం
- ప్రతి జిల్లాలో అధునాతన సౌకర్యాల కల్పనకు చర్యలు
- రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డి

3లో

2019లో బీజేపీదే అధికారం

- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్

4లో

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

ఎమ్మెల్యే డీకే అరుణ డిమాండ్

గద్వాలలో సంతకాల సేకరణ



16

సంతకం చేస్తున్న ఎమ్మెల్యే డీకే అరుణ

పాముకాటుకు అన్నదమ్ముల మృతి

వలస కుటుంబంలో విషాదచాయలు

పరామర్శించిన నాయకులు

ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం



4

మృతి చెందిన హరికృష్ణ, మహేష్

అక్షరాస్యత పెంపునకు సమష్టిగా కృషి చేద్దాం

పాలకుల నిర్లక్ష్యం వల్లే గట్టు వెనుకబాటు

బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడ్



గట్టు మండల కేంద్రంలో అక్షరాస్యతపై నిర్వహించిన సెమినార్‌లో మాట్లాడుతున్న బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడ్

7

ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

జోగులాంబ గద్వాల

సోమవారం, 21 ఆగస్టు 2017, పేజీలు:16



అక్కడ కళకళ ఇక్కడ వెలవెల



ఆల్మట్టి డ్యాం నీటితో కళకళలాడుతున్నా జూరాలకు మాత్రం విడుదల చేయడం లేదు. దీంతో తాగు, సాగు నీటి కోసం ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఏర్పడ్డాయి. అలాగే అక్కడ ఉన్న పార్కు పర్యాటకులను ఆకట్టుకుంటుండగా ఇక్కడ మాత్రం ముళ్ల చెట్లకే పరిమితమైంది. ఆల్మట్టి వద్ద ఉన్న పార్కు బృందావన్ గార్డెన్ ను తలపిస్తుండగా ఇక్కడ మాత్రం నీళ్లు లేక, పర్యాటకులకు సరైన సౌకర్యాలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

ఆల్మట్టి డ్యాం వద్ద ఏర్పాటు చేసిన పార్కు

ఆల్మట్టి డ్యాం వద్ద ఏర్పాటు చేసిన పార్కులో ఆకట్టుకుంటున్న కట్టడం

నిండు కుండలా ఆల్మట్టి



8 లో



వెలవెలబోతున్న జూరాల

జూరాల ప్రాజెక్టు వద్ద పార్కు కోసం కేటాయించిన స్థలం



- ఆల్మట్టి డ్యాంలో పూర్తి స్థాయిలో నీరు
- ఆహ్లాదాన్ని పంచుతున్న పార్కు
- జూరాలకు విడుదల చేయని కర్ణాటక
- పెండింగ్‌లో పార్కు నిర్మాణ ప్రతిపాదనలు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

● సీఐ సురేష్



గద్వాలక్రైం: శాంతి భద్రతలకు విఘా తం కల్గిస్తే ఎంతటి వారి నైనా ఉపేక్షించబోమని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ సురే ష్ అన్నారు. ఆదివారం ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చి న ఇంటర్వ్యూలో ఈ విషయాలు వెల్లడించారు.

శాంతిభద్రతలు కాపాడటంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జిల్లాలో ఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్యర్యంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూస్తున్నాం. జిల్లాలో ఎక్కువ పోలీసుల పర్యవేక్షణతో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూస్తున్నాం.

జిల్లాలో పేకాట నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు?

జిల్లాలో పేకాట స్థావరాలపై దాడులు చేసి వందల వందిపై కేసులు నమోదు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేకాట ఆడుతున్న వారిని గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకుంటాన్నాం. జిల్లాలో పేకాట లేకుండా చేయడమే మా లక్ష్యం.

క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించిన వారిలో కొందరు నేతలకు సంబంధించిన వారిని విడిచిపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి నిజమేనా?

క్రికెట్ బెట్టింగ్‌లో ఇప్పటికీ 15 మందిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపాం. మిగితా వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తాం. క్రికెట్ బెట్టింగ్‌ల విషయంలో ఇంకా విచారణ కొనసాగుతోంది. ఇందులో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించం.

జిల్లాలో కల్తీకల్లు జోరుగా సాగుతున్నా దాడులు చేయడంలేదని ఆరోపణలు ఉన్నాయి?

జిల్లాలోని పలు మండలాల్లో పోలీస్, ఎక్సైజ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశాం.

గద్వాలలో మళ్లీ ట్రాఫిక్ సమస్య పెరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి?

గద్వాలలో ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నాము. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా ట్రాఫిక్ ఎస్సై పర్యవేక్షణలో ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్నారు.

ప్రజలకు మీరిచ్చే సూచన ఏమిటి?

ప్రజల శాంతి భద్రతే పోలీసుల లక్ష్యం. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే నేరుగా పోలీసులను ఆశ్రయించాలి. గ్రామంలో ఎవరైనా అనుమానితులు కనబడినా ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు తెలపాలి.

సీపీఎస్ అంతం.. ఉద్యోగుల పంతం

లీడర్ వాయిస్

పీఆర్‌టీయూ మండల నాయకుడు మల్లికార్జున్



గద్వాలక్రైం: సీపీఎస్ అంతం ఉద్యోగుల పంతం అని పీఆర్‌టీయూ నాయకుడు మల్లికార్జున్ అన్నారు. ఆదివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం వెంటనే డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యాప్రమాణాలకై విద్యార్థుల సంఖ్య నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయ భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే సాకుతో ప్రభుత్వ పాఠశాలను మూసివేయడం తగదని అన్నారు.

పట్టుదలే.. పెట్టుబడి

- ఎల్‌ఎల్‌ఎంలో సీటు సాధించి ఘనత దక్కించుకున్న గద్వాల విద్యార్థిని
- న్యాయ పాఠాలు చెప్పే కళాశాలకు సవాల్ విసిరిన ఎల్‌ఎల్‌ఎం విద్యార్థిని
- ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న శ్రీనిత



తండ్రి శ్రీధర్‌తో కూతురు శ్రీనిత

(ఆంధ్రజ్యోతి, గద్వాల): చిన్న తనం నుంచి న్యాయవాదిగా ఎదగాలనే ఆకాంక్షతో న్యాయవ్యాది పట్టాను సాధించింది గద్వాలకు చెందిన పూజారి శ్రీనిత. ఈమె న్యాయవాద వృత్తిలో పీజీ చేయాలనే పట్టుదలే అల్ ఇండియా ఎల్‌ఎల్‌ఎం టెస్టు రాయడానికి ప్రేమితమయ్యింది. జాతీయ స్థాయిలో నిర్వహించిన సీఎల్‌ఏటి-ఎల్‌ఎల్‌ఎం టెస్టులో 818 ర్యాంక్ సాధించింది. హైదరాబాద్‌లోని నల్సార్ లా యునివర్శిటీలో ఎల్‌ఎల్‌ఎంలో సీట్ సాధించింది.

చదువు పట్ల అసక్తితో

చిన్న తనం నుంచి శ్రీనిత చదువుపట్ల ఆసక్తి ఉందని చెప్పింది. పదో తరగతి వరకు గద్వాలలో విద్యను అభ్యసించి ఇంటర్ హైదరాబాద్‌లోని నారాయణ కళాశాలలో చేసింది. వృత్తి రీత్యా తండ్రి శ్రీధర్ న్యాయవాది. ఈమె తన తండ్రిని అదర్శంగా తీసుకుంది. ఈ మేరకు లా సెట్‌లో ఎంట్రెన్స్‌లో మంచి ర్యాంకు సాధించడంతో ఒరిస్సా రాష్ట్రంలోని కెఐఐటీ భువనేశ్వర్‌లోని లా కాళాశాలలో చేరింది. మేలో నిర్వహించిన సీఎల్‌ఏటీ-ఎల్‌ఎల్‌ఎం టెస్టు రాసి ఆల్‌ఇం డియా స్థాయిలో 818 ర్యాంకు సాధించి ఎల్‌ఎల్‌ఎంకు అర్హత సాధించింది.

స్టేట్ కోటా కింద నల్సార్‌లో అడ్మిషన్

స్టేట్ కోట కింద నల్సార్ యూనివర్శిటీలో సీటు రావడంతో రూ. 50 వేలు కట్టి అడ్మిషన్ తీసుకుంది. ఇందుకుగానూ మరో రూ. 1,55,000 చెల్లించింది. సర్టిఫికేషన్ వెరిఫికేషన్ లో లోకల్ కోటా కిందా ఎల్‌ఎల్‌ఎం సీటు పొందాలంటే ఎల్‌ఎల్‌బి తెలంగాణ రాష్ట్రంలో చదివి ఉండాలని నల్సార్ యూనివర్శిటీ నిబంధన ఉండడంతో పూజారి శ్రీనిత హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు న్యాయమూర్తి స్పందించి ఆమెకు ఉన్నత విద్యలో నష్టం జరగకుండా ఉండేందుకు 4వ స్థానంలో ఉన్న నల్సార్ యూనివర్శిటీని కాదని రెండో స్థానంలో పంజాబ్ రాష్ట్రం పటియాలలో ఉన్న రాజీవ్‌గాంధీ నేషనల్ లా యూనివర్శిటీలో సీటు కేటాయించారు. శ్రీనిత ఈ నెలలో వెళ్లి రాజీవ్‌గాంధీ లా యూనివర్శిటీలో అడ్మీషన్ తీసుకుని తన పట్టుదలను నిరూపించుకుంది.

చెల్లెలు కూడా న్యాయవాద వృత్తిలోనే

తండ్రి శ్రీధర్ న్యాయవాది. తనకు ఇద్దరు కూతుళ్లు. కూతుళ్లు కూడ న్యాయవాది వృత్తిని ఎంచుకోవడానికి న్యాయవాది విద్యను అభ్యసించడానికి ఎంతో ప్రోత్సహించాడు. పెద్ద కూతురు శ్రీనిత లా పీజీలో చేరింది. పూజారి శ్రీధర్ రెండో కూతరు శ్రీలేఖ కూడ ప్రస్తుతం ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీలో లా మూడో సంవత్సరం చదువుతోంది. తల్లి సునీత ట్రాన్స్‌ఫోర్టు కార్యాలయంలో ఉద్యోగం చేస్తుంది.



లా బుక్‌ను పరిశీలిస్తున్న శ్రీనిత

న్యాయమే గెలిచింది.



న్యాయం చెప్పడానికి, వాదించడానికి చదివే ఉన్నత చదువుల్లో ఇలాంటి చిక్కులు ఉంటాయని తెలియదు. లా యూనివర్శిటీల్లో తనకు న్యాయం జరుగలేదని న్యాయస్థానాన్ని అశ్రయించాను. అక్కడ నాకు న్యాయం లభించింది. నాకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకుండా ఉండడానికి నా కేసు మార్గం దర్శనం కానుంది. ఎల్‌ఎల్‌ఎంలో సీటు వచ్చినందుకు సంతోషంగా ఉంది.

పూజారి శ్రీనిత, ఎల్‌ఎల్‌ఎం స్టూడెంట్, గద్వాల

అలరించిన అన్నమయ్య స్వరార్చన



అన్నమాచార్య సంకీర్తనలను ఆలాపన చేస్తున్న పద్మాలయ బృందం

గద్వాలక్రైం : పట్టణంలోని బాలభవన్ ఆడిటోరియంలో స్థానిక కళాకారుల ఆధ్వర్యంలో చేపట్టిన తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనల మహాయజ్ఞం మూడవ రోజు ఆదివారం శ్రోతలను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. వర్షాభావ పరిస్థితి తలెత్తకుండా సమృద్ధిగా వర్షాలు కురిపించాలని శ్రీ వెంకటేశ్వరుని వేడుకుంటూ చేపట్టిన సంకీర్తనలను ఆలపించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సంకీర్తనలో భాగంగా నాగర్‌కర్నూలుకు చెందిన శ్రీమతిపద్మాలయ ఆచార్యచే అన్నమాచార్య స్వరార్చన, శ్రీ సామవేదం వేణుగోపాలాచారి, గాజుల కాశీనాథ్ బృందంచే అన్నమయ్య సంకీర్తన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నమాచార్య సంకీర్తనాలాపనకు విద్యార్థినీలు నృత్యం చేశారు. అనంతరం తిరుమలతిరుపతి దేవస్థానం అన్నమయ్య ప్రాజెక్టు ఆస్థాన విద్వాంసుడు గురజాడ మధుసుదన్‌రావు అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించగా ఆయనకు హైద్రాబాద్‌కు చెందిన ఎస్. శ్రీనివాస్‌రాజు గాన సహకారం అందించారు. వ్యాఖ్యాతగా మూలంపల్లి శుభా విశ్వనాథ్ వ్యవహరించారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న దృశ్యం

సకలదేవతల నిలయం గంజిపేట వెంకటేశ్వరాలయం

ఆధ్యాత్మికం

గద్వాలక్రైం: జిల్లాలో గంజిపేట వెంకటే శ్వరాలయం సకల దేవతల కు నిలయంగా పేరొందింది. నిత్యం పూజలు అందుకుంటూ భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా నిలుస్తున్నాడు ఇక్కడి స్వామి వారు. వెంకటేశ్వరుని ఆలయం హరిహరాదుల క్షేత్రంగా మారి భక్తులకు కొలువై ఉన్నది. తూర్పున శ్రీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారు, దక్షిణాన స్వయంభువు ఆంజనేయస్వామి నెలవై ఉన్నారు. ఈ ఆలయంలో బృందావన్ కట్ట, అశ్వద్ధామ వృక్షాలు, నవగ్రహాలు, శ్రీరామస్తూపం ఉన్నాయి. వీటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తే కోరిన కోరికలు తీరుతాయని ప్రజల నమ్మకం. ఈ దేవాలయంలో ప్రతిరోజు పూజలు నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి, శ్రీరామనవిమి వేడుకలు ఇక్కడ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని అర్చకులు త్రివిక్రమాచార్యులు తెలిపారు. ఆలయ నిర్మాణ దాతలు స్థానిక దివంగత మహంకాళి నారాయణ కుటుంబీకులు ప్రతిఏటా శ్రీరామనవిమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని చెప్పారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

మూతపడిన 111వ లెవల్ క్రాసింగ్

ఇటిక్యాల: రైల్వే అధికారులు 111వనంబరు లెవల్ క్రాసింగ్‌ను మూసి వేశారు. ఖరీఫ్ పనులు సాగుతున్న సమయంలో క్రాసింగ్‌ను మూసి వేయడంతో కష్టాలు పడుతున్నట్లు ఇటిక్యాల మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో గతనెలలో 111వ లెవల్‌క్రాసింగ్‌ను మూసివేశారు. 109నంబరు లెవల్ క్రాసింగ్ ఇటిక్యాల నుంచి 112లెవల్ క్రాసింగ్ వేముల సమీపం నుంచి పంటపొలాలకు వెళ్లేందుకు కిలోమీటర్ల దూరం వెళ్లి పంటపొలాలకు చేరుకోవాల్సి వస్తోందని వాపోయారు. నెలరోజుల పాటు వెసులు పాటు కల్పించి లెవల్ క్రాసింగ్ మీదుగా రైతులు రాకపోకలు సాగిస్తూ పంటపొలాలకు వెళ్లి పనులు చేసుకుంటున్నారు. తిరిగి నాలుగు రోజుల క్రితం లెవల్ క్రాసింగ్‌ను మూసివేయడంతో తమకు కష్టాలు తప్పడం లేదని రైతుల వాపోతున్నారు. లెవల్ క్రాసింగ్ సమీపంలో వంతెన ఉందని దాని ద్వారానైనా రైతులు ఎద్దులబండ్లు వెళ్లే విధంగా వంతెన సరిచేయాలని రైతులు రైల్వే అధికారులను కోరుతున్నారు.



మూసివేసిన రైల్వే లెవల్ క్రాసింగ్

తపాలా సేవలు

విస్తరిస్తున్నాం

- సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకొని ముందుకు పోతున్నాం
- ఆధార్‌కార్డు అప్‌డేట్ కేంద్రాలుగా పోస్టాఫీసులు
- పేమెంట్ బ్యాంక్‌లుగా సేవలు
- పెరిగిన లావాదేవీలు
- రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ పీవీఎస్‌రెడ్డి



హైద్రాబాద్ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ పీవీఎస్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, గద్వాల): 'పెరిగిన సాం కేతికతతో ఆదరణ కరువవుతున్న పోస్టాఫీసులకు పూర్వ వైభవం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అనేక ఆలోచనలు చేస్తోంది. ఇందుకు అవసరమైన నిధులను కూడా బడ్జెట్‌లో కేటాయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సేవలన్నీ పోస్టాఫీసుల ద్వారానే జరగాలనే లక్ష్యాన్ని అందుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాం.' అని పోస్టుమాస్టర్ జనరల్ పీవీఎస్‌రెడ్డి అన్నారు. శనివారం గద్వాలకు వచ్చిన సందర్భంగా ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక అంశాలను వెల్లడించారు.

పోస్టాఫీస్ సేవలు పునరుద్ధరించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ?

ప్రధానంగా పోస్టాఫీసుల్లో సర్వీస్ సేవలు పెంచడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాం. ఈ మధ్య ప్రభుత్వం ఇందుకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్‌ను నిధులు కేటాయించింది. పోస్టాఫీసులకు పూర్వ వైభవం తీసుకురావడానికి అనేక కొత్త మార్గాలను అన్వేషిస్తు అమలు చేస్తున్నారు.

పోస్టాఫీసుల ద్వారా అందిస్తున్న కొత్త సేవలు ఏమైనా ఉన్నాయా ?

పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు సేవలను అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లాలో తొలి పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. రెండోదిగా వరంగల్‌లో ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో సిద్దిపేట, మెదక్, నల్లగొండ, అదిలాబాద్ జిల్లాలో పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం.

ఆధార్ అప్‌డేట్స్ పోస్టాఫీసుల్లో ఎలా చేసుకోవాలి?

ప్రధానంగా ఆధార్ కార్డులో అడ్రస్ మార్పులు, పేర్లలో తప్పులు, కొత్త పేర్లను చేర్చడం లాంటి సేవలు కల్పిస్తున్నాం. కొత్తగా ఆధార్ కార్డు తీసుకోవాలనుకునే వారికి కూడా సేవలు అందిస్తున్నాం. ఇలాంటి సేవలు 35 పోస్టాఫీసుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నాయి. పారదర్శకత కోసం ప్రత్యేకంగా కొంత మంది పోస్టాఫీసు సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఆధార్ అప్‌డేషన్ కార్యక్రమాన్ని మొదలు పెట్టాం.

కొత్త జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు?

పాత జిల్లాలతోపాటు కొత్త జిల్లాల్లో కూడా ప్రతి పోస్టాఫీసును బ్యాంక్‌గా మార్చాలని నిర్ణయం తీసుకుంటున్నాం. ఈ మేరకు పాత, కొత్త అనే తేడా లేకుండా అన్ని జిల్లాల్లో హెడ్ పోస్టాఫీసుల్లో బ్యాంక్ సేవలు విస్తరించడానికి చర్యలు చేపడుతున్నాం. ఈ బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడం తప్ప డిపాజిట్లు తీసుకోవడం, డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయడం, పలు సంస్థలకు సంబంధించిన బిల్లులు చెల్లింపులు చేయడం, అన్ని బ్యాంకులకు సంబంధించిన లావాదేవీలు పోస్టాఫీసులో నిర్వహించడం చేస్తున్నాం. వచ్చే నెల నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

తపాలా సేవలను ఇంకా ఏవిధంగా విస్తరించనున్నారు..?

చిన్న, పెద్ద కంపెనీలకు సంబంధించిన పార్శిల్, రిజిస్టర్ పోస్టు సేవలను పెంచాం. దీంతో పోస్టాఫీసులకు చాలా లాభాలు వస్తున్నాయి. గతంలో సంవత్సరానికి రూ.100 కోట్ల బిజినెస్ జరిగితే ప్రస్తుతం రూ.223 కోట్లు లావాదేవీలు జరుగుతున్నాయి.

పోస్టాఫీసుల ద్వారా అందిస్తున్న ఇతర సేవలు ఏమిటి?

ఉపాధి హామీ కూలీలకు, పెన్షన్ దారులకు పోస్టాఫీసు సేవలు అందిస్తోంది. ఈ సేవల వల్ల పోస్టాఫీసులపై ప్రజల్లో పూర్తి విశ్వాసం పెరిగింది అనుకుంటున్నాం.

ఇష్టంతో చదివితే మంచి ఫలితం

- సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకెళ్లాలి
- తక్కువ సమయంలోనే రిషి అకాడమీ మంచి ఫలితాలు
- నీట్ పరీక్ష శిక్షణ నిపుణుడు నకిరెకంటి శ్రీనయ్య
- రిషి అకాడమీ చైర్మన్ చంద్రకళ వెంకట్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రీనయ్య

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: విద్యార్థులు ఇష్టంతో చదివితే మంచి ఫలితం వస్తుందని నీట్ పరీక్ష శిక్షణ నిపుణులు నకిరెకంటి శ్రీనయ్య అన్నారు. రిషి మెడికల్, ఐఐటీ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్‌లో నీట్ -2018 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష రాసే విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా చదవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారు అన్నదానిపై ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. నీట్ పరీక్ష జాతీయస్థాయిలో జరుగుతున్నందున దీనికి తీవ్ర పోటీ ఉంటుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని భౌతిక, రసాయన శాస్త్రాలలో ఎక్కువ మార్కులు సాధించే విధంగా దృష్టి పెట్టాలన్నారు. పరీక్ష ఉందని విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో చదవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను నీట్ పరీక్ష శిక్షణ కోసం సుదూర ప్రాంతాలకు శిక్షణ కోసం పంపిస్తున్నారని దీంతో వారు కొంత బెంగతో సరిగ్గా చదవలేకపోతున్నారన్నారు. అనుకున్న ఫలితాలు కూడా సాధించడం లేదని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా రిషి మెడికల్ అకాడమీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్థాపన మొదటి ఏడాదిలోనే మంచి సీటు సాధించడం జరిగిందని గుర్తు చేశారు. సవాళ్లను ఎదుర్కొని ముందుకు వెలితే అనుకున్నది సాధించడం కష్టమేమికాదన్నారు. రిషి మెడి కల్ ఐఐటీ అకాడమీ డైరెక్టర్ చంద్రకళ వెంకట్ మాట్లాడుతూ సుదూప ప్రాంతాలకు వెళ్లి శిక్షణ తీసుకునే అనుభవం తమకు కూడా ఎదురయ్యిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తమవంతు కృషి చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ అకాడమీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రారంభించిన మొదటి ఏడాదిలోనే మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో రిషి మెడికల్, ఐఐటీ అకాడమి సలహాదారు ఎస్.వెంకటయ్య, న్యూరిషి డైరెక్టర్ కృష్ణారావు, ప్రవీణ్, ప్రైవేటు స్కూల్స్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రిషి మెడికల్ అకాడమీ ఇన్ చార్జీ వేణు, ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డుకు మరమ్మతులు

కేటీదొడ్డి: మండల పరిధిలో ఉన్న గద్వాల- రాయిచూరు అంతర్రాష్ట్ర రహదారి ఈసర్లపాడుకు ఉన్న మట్టి రోడ్డును ఆదివారం గ్రామ సర్పంచు ఉరుకుందు మరమ్మతులు చేయించారు. దారి వెంట ఉన్న ముళ్లచెట్లను జేసీబీతో తొలగించి ట్రాక్టర్లతో మట్టితో విశాలంగా మొరాన్ని కొట్టించారు. సోమవారం కేటీదొడ్డి బస్టాండ్ నుంచి పాతగ్రామంలో ఉన్న మట్టిరోడ్డును కూడా మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు జూరాల. అలాంటి ప్రాజెక్టును తిలకించేందుకు నిత్యం పర్యాటకులు వస్తూనే ఉంటారు. పాలకుల నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం వెరసి పర్యాటకుల పాలిట శాపంగా మారింది. సరైన సౌకర్యాలు లేక ఇక్కడికొచ్చే పర్యాటకులు పడుతున్న పాట్లు అన్నీఇన్నీ కావు.. 1996లోనే జాతికి అంకితమైన జూరాల ప్రాజెక్టు పర్యాటక పరంగా జరిగిన అభివృద్ధి శూన్యం. కుటుంబ సమేతంగా ప్రాజెక్టు అందాలను వీక్షించేందుకు వచ్చేవారు కూర్చొనేందుకు నిలువు నీడ లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం జూరాల కోసం బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయిస్తోంది. దీంట్లో చాలా వరకు నిధులు మిగులుతున్నా పర్యాటకాభివృద్ధికి ఖర్చు చేయకపోవడం విచారకరం.

జూరాల పర్యాటకంపై నజరేదీ..?

- మంజూరు కాని నిధులు
- కలగా మారిన అభివృద్ధి
- పర్యాటకులకు నిలువ నీడ కరువు
- పర్యాటక పనులు ప్రారంభమయ్యేనా?



జూరాల వద్ద పర్యాటకుల సందడి

ధరూర్: జూరాల ప్రాజెక్ట్ పర్యాటక అభివృద్ధిపై పాలకులు, అధికారులు దృష్టి పెట్టలేదు. ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సంఖ్య పెంచేందుకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు లేవు. దీంతో ప్రాజెక్ట్ వద్ద పర్యాటక అబివృద్ధి కలగానే మిగులుతుంది. ప్రాజెక్ట్ మొదలైన నాటి నుంచి జూరాల వద్ద పర్యాటక అభివృద్ధిపై పాలకులు దయచూపడం లేదు. దీంతో జూరాల వద్ద పర్యాటకం అన్న పదానికి అర్థం లేకుండా పోయింది. దీంతో ప్రాజెక్ట్‌ను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటక శాఖ సంగతి పక్కన పెడితె సాగు నీటి శాఖ వద్ద వేల కోట్ల రూపాయలు మగ్గుతున్న జూరాల పర్యాటక అభివృద్ధికి మాత్రం నిధులు మంజూరుకు ముందుకు రావడం లేదు. 1996లో జాతికి అంకితమైన ఈ ప్రాజెక్ట్ వద్ద మైసూర్‌లోని బృందావన్ గార్డెన్ తరహాలో అభివృద్ది పనులు చేపట్టి సుందరమైన పార్కు నిర్మిస్తామని చెప్పినా పాలకుల మాటలు నీటి మూటలుగా మిగిలాయి. వీపీపీ పద్ధతిలో రూ.90లక్షలతో జూరాల వద్ద విడిది భవన నిర్మాణానికి నిధులు కేటాయించి ఏళ్లు గడుస్తున్నోంది. రోజురోజుకు పెరుగుతున్న వ్యయ ప్రయాసలతో కాంట్రాక్టర్లు పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. ప్రతిఏటా రాష్ట్ర బడ్జెట్‌లో జూరాలకు కనీసం రూ.100కోట్ల నిధులు వస్తున్నా ఇచ్చిన నిధుల ఖర్చు చేయలేక సాగునీటి శాఖ చితికిల పడుతుంది. వాటిలో కొంతమేర అయిన నిధులు ఖర్చుచేసి జూరాల పర్యాటకం అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

కరువైన నీడ

ప్రాజెక్ట్‌ను తిలకించడానికి వచ్చే పర్యాటకులకు నిలువ నీడ కరువైంది. సుదూర ప్రాంతాల నుంచి జూరాల ప్రాజెక్టును చూడేందుకు వచ్చే పర్యాటకులు అవస్థలు పడుతున్నారు. కుటుంబ సమేతంగా వచ్చే వారు కనీసం కూర్చొడానికి కూడా జాగా లేకపోవడంతో వారు పడుతున్న కష్టాలు వర్ణణాతీతం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అతి పెద్ద ప్రాజెక్టుపై పాలకులు, అధికారులు ఇంతలా వివక్ష చూపడం తగదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పార్కును పట్టించుకునే...

పార్కుస్థలంలో పిచ్చి మొక్కలు మెలిచి దీనావస్థకు చేరుకుంది. దీన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. జూరాల ప్రాజెక్ట్ కుడి కెనాల్ వద్ద పార్కు నిర్మాణం కోసం స్దలాన్ని కేటాయించారు. 2006లో రూ.2కోట్లతో పార్కు స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించారు. ప్రహరీ నిర్మించి పదకొండేళ్లు కావస్తున్నా నేటికీ పార్కు నిర్మాణం జరగకపోగా అక్కడంతా పిచ్చి మొక్కల మెలిచి నిరుపయోగంగా మారింది.

ఇంటర్వ్యూ

పారిశుధ్య పనులు చేపడుతున్నాం

ద్యాగదొడ్డి గ్రామ కార్యదర్శి గోపాల్‌నాయక్



ధరూర్: మండలంలోని ద్యాగదొడ్డి గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతున్నామని గ్రామ కార్యదర్శి గోపాల్ నాయక్ పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యపై కూడా దృష్టి సారిస్తున్నామన్నారు. పలు అంశాలపై ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ముచ్చటించారు.

తాగునీటి సమస్య ఉందా?

రెండు నెలల కితం తాగునీటి సమస్య ఉండేది. ట్రాన్స్‌ఫార్మర్ లేని కారణంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నాం.

పారిశుధ్య పనులు ఎలా సాగుతున్నాయి?

గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతున్నాం. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాం. అందులో భాగంగా క్లోరినేషన్ పూర్తి చేశాం

ట్యాంకులను శుభ్రపరుస్తున్నారా?

స్థానిక సర్పంచు ద్వారా ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్ర పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అందులో భాగంగా బ్లీచింగ్ పౌడర్‌వేసి శుభ్ర పరుస్తున్నాం.

ఇంటింటి నల్లా కనెక్షన్లు కొనసాగుతున్నాయా?

మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ఇంటింటికి కొళాయి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయా?

గ్రామంలో ఉన్న అర్హులందరికి ఆసరా, వృద్ధాప్య పింఛన్లు అందుతున్నాయి. ఏ వైనా సమస్యలుంటే సమాచారం ఇవ్వాలి.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించుదాం

● బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడు

గట్టు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారంలో నాటిన చెట్లను సంరక్షించే బాధ్యత అందరం తీసుకోవాలని బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయగౌడు పేర్కొన్నారు. ఆదివారం సెమినార్‌కు హాజరైన సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. ప్రధానంగా గట్టు మండలంలో అడవులు లేక పోవడంతో ప్రస్తుతం వర్షాలు కురువక దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొంటున్నామని ఈ పరిస్థితుల నుండి గట్టెక్కాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బైపీసీ, ఎంపీసీ గ్రూపులు మంజూరు చేయించండి

● ఆంజనేయగౌడ్‌కు వినతి

గట్టు: ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బైపీసీ, ఎంపీసీ గ్రూపులు మంజూరుకి కృషి చేయాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పటేల్ శశిధర్‌రెడ్డి, బిసి కమిషన్ సభ్యుడికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్రూపులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీశైలం సాహిత్య సమ్మేళనంలో అయిజ వీరశైవులు

అయిజ: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైల దేవస్థానంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు జరిగిన సాహిత్య సమ్మేళనానికి అయిజ నుంచి అధిక సంఖ్యలో వీరశైవులు తరలి వెళ్లారు. శ్రీశైల జగద్గురు డాక్టర్ చెన్న సిద్దిరామ పండితారాధ్య శివాచార్యులచే ఆధ్యాత్మిక ప్రసంగం సాగింది. గతాన్ని హేతుబద్ధంగా బేరీజు వేసుకుంటూ వర్తమానాన్ని సరిపోల్చుకుంటూ భవిష్యత్ నిర్మాణానికి పునాది వేయవలసిన అవసరాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని తెలియచెప్పారని వీరశైవులు తెలిపారు. అయిజ వీర శైవ సంఘం అధ్యక్షుడు బస్వరాజ్‌ను జగద్గురు శాలువ కప్పి సన్మానించి, పత్రాన్ని అందించారు. సభ్యులు రవి, విద్యాధర్, శ్రీదర్, వినోద్, చందు, మల్లికార్జున్, జగదీశ్, నాగరాజు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ చెన్న సిద్దిరామతో సన్మానం పొందుతున్న వీరశైవ సంఘం అధ్యక్షుడు బస్వరాజ్



సాహిత్య సమ్మేళనానికి హాజరైన అయిజ వీరశైవులు

శతాబ్ది ఉత్సవాలపై సమావేశం

అలంపూర్: వంద సంవత్సరాలు పూర్తి అలంపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల శతాబ్ది ఉత్సవాలపై పూర్వపు విద్యార్థులు, అలంపూర్‌సర్పంచు జయరాములు అధ్యక్షతన సమావేశంను ఏర్పాటుచేశారు. సర్పంచు మాట్లాడుతూ రాష్ట్రంలోనే గుర్తుండేలా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిద్దామన్నారు. 2017 అక్టోబరు 14న ఉత్సవాల నిర్వహణకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నతస్థానాల్లో ఉన్నారన్నారు. ఇలాంటి మేధావులు కూడా శతాబ్ది ఉత్సవాలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. పాఠశాల ఖ్యాతి ఖండాంతరాలకు పాకాలని పిలుపునిచ్చారు. మాజీఎంపీపీ ఆంజనేయులు, సుదర్శన్‌గౌడ్, రిటైర్డు తహసీల్దారుషేక్షావలి, వెంకటరంగయ్య, గురుదేవ్‌నందు, రేపల్లి దేవదాసు, జానయ్య, దేవన్న, వెంకటేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ జెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు ఆటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహసంబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్యసాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాముకాటుతో ఇద్దరి మృతి


పాముకాటుతో చనిపోయిన హరికృష్ణ


మహేష్ మృతదేహం

- అన్నదమ్ముల మరణంతో నర్సింగాపురంలో విషాదఛాయలు

మదనాపురం: పాముకాటుకు గురై అన్నదమ్ములు మరణించిన సంఘటన వనపర్తి జిల్లా మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన హరికృష్ణ(10), మహేష్(8) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 4, 3వ తరగతులు చదువుతున్నారు. వారి తల్లిదండ్రులు ఆశన్న, ఈశ్వరమ్మ బతుకుదెరువు కోసం వలస వెళ్లడంతో నాయనమ్మ దగ్గరే ఉంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి హరికృష్ణ తనకు పాము కాటు వేసిందని బాబాయికి చెప్పాడు. దీంతో వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి అక్కడే చనిపోయాడు. మృతదేహాన్ని ఆటోలో ఇంటికి ఉదయం 4కు తీసుకురాగా మహేష్ నోటినుంచి కూడా నురుగు వస్తుండడంతో వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఉదయం 7కు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గ్రామానికి చేరుకున్నారు. ఉన్న ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆ తల్లిదండ్రులు కలలుగన్నారు. అన్నదమ్ములిద్దరూ ఒకేసారి పాముకాటుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. వారి మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

సంఘటన స్థలానికి చేరుకున్న తహసీల్దార్ సింధూజ వారికి భూమి, ఇల్లు లేకపోవడంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. కలెక్టర్ శ్వేతామహంతి ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి రూ. 75వేల చొప్పున రూ.లక్షా, 50 వేల సహాయం ప్రభుత్వం తరఫున అందిస్తామని తహసీల్దార్ తెలిపారు. తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం రూ.5వేలు అందజేశారు.

ఎమ్మెల్యే, నాయకుల పరామర్శ

ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వ్యక్తిగతంగా రూ. 10వేలు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియాను త్వరగా అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డోకూర్ పవన్‌కుమార్ రెడ్డి రూ. 10వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. పరామర్శించిన వారిలో టీఆర్‌ఎస్, కాంగ్రెస్‌పార్టీల మండల అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, ఉమామహేశ్వర్‌రెడ్డి, భీంరెడ్డి, ప్రశాంత్, విజయేందర్‌రెడ్డి, వెంకటనారాయణ, జగదీష్, డాక్టర్ మోహన్ తదితరులు ఉన్నారు.

పాలమూరు ఎత్తిపోతల సాధనకు పార్టీలకతీతంగా పోరాటం

- పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, సీపీఎం, సీపీఐ నాయకులు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు

షాద్‌నగర్‌టౌన్: పాలమూరు జిల్లా వాసుల గొంతు ఆరిపోకుండా.. రైతులకు సాగునీరందే విధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల సాధనకు పార్టీలకతీతంగా ఉద్యమిద్దామని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం.రాఘవాచారి పిలుపునిచ్చారు. పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ శివదత్తా గార్డెన్స్‌లో ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, సీపీ ఎం, సీపీఐ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రచారోద్యమ కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం రాఘవాచారి మాట్లాడుతూ నీళ్లు.. నిర్వాసితుల కోసం గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం లో చలనం లేదన్నారు. నల్లొండ జిల్లాకు న్యాయం చేస్తూ పాలమూరు జిల్లాకు మాత్రం ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా జూరాల ప్రాజెక్ట్ నుంచి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఫేజ్-1గా చేపట్టాలని, శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్-2గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగం చేసి భూముల ముంపు నివారించి రైతులకు కాపాడాలని డిమాండ్ చేశారు. పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలించే పథకాన్ని వెంటనే ఆపాలని అన్నారు. చేవెళ్ల నుంచి గోదావరి నీటిని షాద్‌నగర్ నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లికి తీసుకురాగల అవకాశాలను పరిశీలించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ ప్రభుత్వం కృష్ణా, గోదావరి నీటిని అధికంగా నల్గొండ జిల్లాకు అందించేలా కృషి చేస్తున్నదని, వెనుకబడిన పాలమూరు జిల్లా రైతుల గోసను దృష్టిలో ఉంచుకుని పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 10వేల కోట్లతో పూర్తయ్యే ఈ పథకం సర్వే నిమిత్తం 6వేల కోట్లను విడుదల చేసిందని గుర్తుచేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలమూరు జిల్లాను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.రాజు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బుద్దుల జంగయ్యలు మాట్లాడారు. సమావేశంలో వేదిక రాష్ట్ర కోశాధికారి టీజీ. శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్, వైస్ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, యాదవాచారి, బాబర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేరోజు మూడిళ్లలో చోరీ

- 6 తులాల బంగారం, రూ.15 వేల నగదు అపహరణ


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ

అచ్చంపేట అర్బన్: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని టీచర్స్‌కాలనీలో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి బందగి ఇంట్లో అద్దెకుంటున్న రాజేందర్, గోపాల్, పక్కనే ఉన్న మల్లికార్జున్ ఇళ్లల్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. సీఐ రామకృష్ణ, ఎస్సై అనుదీప్‌ల వివరాల ప్రకారం ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లడంతో దొంగలు ఇళ్ల తాళాలు పగలకొట్టి ఆర్టీసీ కండక్టర్‌రాజేందర్ ఇంట్లో బీరువా పగలకొట్టి 3 తులాల బంగారం, రూ. 15 వేల నగదు అపహరించారు. అదే భవనంలో గోపాల్ అనే వ్యక్తి బంధువుల ఇంటికి వెళ్లడంతో దొంగలు చొరబడి 2 తులాల బంగారు ఆభరణం, పక్కనే ఉన్న మల్లికార్జున్ ఇంట్లో బంగారు ఆభరణాను అపహరించారు. ఆదివారం ఉదయం అది గమనించిన ఇంటి యజమాని బందగి అద్దెకుంటున్న వారితో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. జాగిలాలతో ఆధారాల కోసం గాలింపు చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనుదీప్ తెలిపారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య


లక్ష్మీదుర్గ మృతదేహం

బిజినేపల్లి: నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లికి చెందిన లక్ష్మీదుర్గ(25) అనే మహిళ కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురై ఆదివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై ప్రదీప్‌కుమార్ వివరాల ప్రకారం గుంటూరు జిల్లా రేపల్లె మండలం లంకినేనిదిబ్బకు చెందిన రవి అనే వ్యక్తి బిజినేపల్లిలో ట్రాక్టర్ ట్రాలీ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాడు. గత ఐదేళ్లుగా రవి కుటుంబం బిజినేపల్లిలో నివాసముంటోంది. ఆదివారం తెల్లవారుజామున భార్యాభర్తలు గొడవపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన లక్ష్మీదుర్గ ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి భర్త రవి, ఇద్దరు కూతుళ్లున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గేదె కడుపు నుంచి ప్లాస్టిక్, క్లాత్ తొలగింపు


ప్లాస్టిక్‌ను తొలగిస్తున్న పశువైద్యులు

పదర: నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం పెట్రాల్‌చేన్ గ్రామంలో బర్రె నుంచి ప్లాస్టిక్, క్లాత్‌ను మండల పశువైద్యాధికారి మారుతి ఆధ్వర్యంలో ఆదివారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రాల్ చేన్ గ్రామానికి చెందిన మండ్లి లింగయ్య తన గేదె 30 రోజుల నుంచి మేత మేయడం లేదని తెలుపగా ప్రాథమిక చేసినా తగ్గలేదన్నారు. దీంతో రైతునుంచి పూర్తి వివరాలు తెలుసుకొని గేదె నుంచి దాదాపు 20 కిలోలకు పైగా ప్లాస్టిక్, క్లాత్‌ను సర్జరీచేసి బయటకు తీశామన్నారు. గేదె సురక్షితంగా ఉండడంతో యజమాని, సర్పంచ్, రైతులు పశువైద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సర్జరీలో డాక్టర్‌తోపాటు అటెండర్ బాలీశ్వరయ్య, గోపాలమిత్ర దశరథ్‌లు ఉన్నారు.

'2019లో బీజేపీదే అధికారం'

వనపర్తి అర్బన్: బీజేపీ 2019లో తెలంగాణలో అధికారంలోకి వస్తుందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్ గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మోహన్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి భరత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేవైఎం కార్యకర్తలంతా గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల రవీందర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్‌వైస్ చైర్మన్ బి.కృష్ణ, దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు రజనిరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, నాగభూషణంగౌడ్, నాయకులు మేర్వరాజు, బుడ్డన్న, వెంకటేష్ సాగర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ సమాచార ఫోన్ నెంబర్లు 08546278365, 9515641645, 7013959880

వంట గ్యాస్ సిలిండర్ ఆన్‌లైన్ బుకింగ్ కోసం 9666023456

సినిమా గైడ్



భువనేశ్వర్ - లై
శివసాయి - జయ జానకి నాయక
మాధవ్ - నేనే రాజు నేనే మంత్రి

కూరగాయల ధరలు



టమాట	50	చిక్కుడు	60
వంకాయ	60	ఉల్లి	40
కాకర	40	బీన్స్	60
బెండ	30	బీట్‌రూట్	60
దొండ	30	పచ్చిమిర్చి	40
ఆలు	30	క్యారెట్	80
క్యాబేజీ	30	ముల్లంగి	60
కాలీఫ్లవర్	50	బీరకాయలు	30
క్యాప్సికం	50	దోసకాయ	40

తహసీల్దార్ కార్యాలయంలో బయోమెట్రిక్ ఏర్పాటు

ఇటిక్యాల: తహసీల్దార్ కార్యాలయంలో శనివారం బయోమెట్రిక్ మిషన్ ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరై ప్రజలకు సేవలందించేందుకు గాను బయోమెట్రిక్ విధానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఒకే ప్రహరీ పరిధిలో ఉండే ఎంపీడీఓ, వ్యవసాయశాఖ, ఉపాధిహామీ, ఐకేపీ కార్యాలయాలు ఉన్నాయి. అన్ని శాఖల ఉద్యోగులు సమయపాలన పాటించే విధంగా బయోమెట్రిక్ మిషన్ ను ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ శాఖ అధికారులు తెలిపారు.

ఘనంగా సద్భావన దినోత్సవం



రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఉండవల్లి: మండల కేంద్రమైన ఉండవల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన రాజీవ్‌గాంధీ 77వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఆధునిక, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా దేశాన్ని ముందుకు నడిపిన దార్శనికుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని సద్భావన దినంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మక్బర్‌బాష, ముత్యాలరెడ్డి, బట్ల దిన్నె రాముడు, బోయ శ్రీనివాసులు, ప్రకాష్, భీముడు, దామోదర్, దేవరాజు, జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్డుకు మోక్షమెప్పుడో..!



రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

అలంపూర్: అలంపూర్ పరిధిలోని పలు కాలనీలలో సీసీ వేయడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం చూపుతున్నారని కాలనీ వాసులు మండిపడుతున్నారు. కొన్ని నెలల క్రితం కర్నూలుకు చెందిన రాజ్యసభ సభ్యుడు టీజీవెంకటేష్ నిధుల నుంచి రూ.25లక్షలు సీసీరోడ్ల పనులకు నిధులు మంజూరు చేశారని, సీసీరోడ్డు ఎప్పుడో పూర్తి కావాల్సి ఉండగా నేటికీ సీసీరోడ్డు వేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై వర్షం నీరు నిల్వ ఉండి బురదమయంగా మారుతోందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు వేయించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

దళితులపై దాడులు ఆపకుంటే సహించం

మాలమహానాడు మహేశ్వరరావు

అలంపూర్: రాష్ట్రంలో దళిత నాయకులపై జరుగుతున్న దాడులను ఆపకుంటే సహించబోమని మాల మహానాడు నాయకులు మహేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో దళితుల మహాగర్జన పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 23న ఢిల్లీలో ని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ మాలమహానాడు ఆధ్వర్యంలో జరిగే దళితుల మహాధర్నాకు మాలలంతా హాజరు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ, రాష్ట్రంలో కేసీఆర్‌లు దళితులపై దాడులు జరుగుతున్నా మౌనం వహిస్తున్నారన్నారు. మాలల జీవన భద్రతను ఛిద్రం చేస్తున్నారన్నారు. దాడులు ఆపనిపక్షంలో ప్రభుత్వాలపై తిరగబడి వచ్చే ఎన్నికల్లో దళితుల సత్తా చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు శ్రీధర్, శ్రీకాంత్, నడిపిబాబు, మునిస్వామి, సూరిబాబు, మద్దిలేటి, నాగరాజు, పరశురాముడు పాల్గొన్నారు.

చిన్నారుల చందా గోల

● వాహనాలు ఆపి మరీ చందా వసూలు
● పొంచి ఉన్న ప్రమాదం



వాహనాలను ఆపి చందాలు వసూలు చేస్తున్న చిన్నారులు

అయిజ: వినాయకక చవితి సందర్భంగా చిన్నారులు చందాలు వసూలు చేసే పనిలో పడ్డారు. రహదాలపై భారీ వాహనాలను కూడా ఆపి మరీ చందాలు వసూలు చేస్తున్నారు. ప్రమాదాలు జరుగుతాయని కూడా ఆలోచించకుండా వాహనాలు నిలిపి మరీ చందాలు అడుగుతు న్నారని వాహనదారులు వాపోతు న్నారు.

రహదారికి అడ్డంగా తాడుకట్టి

రహదారికి అడ్డంగా తాడుకట్టి మరీ పిల్లలు వినాయక చందాలు వసూలు చేస్తున్నారు. అధిక వేగంతో వస్తున్న వాహనాలను సైతం నిలిపి చందాలు అడుగుతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం మండల కార్యాలయం సమీపంలో చందాలు వసూలులో భాగంగా దగ్గరకి వచ్చిన ద్విచక్ర వాహనానికి అడ్డంగా తాడు లాగటంతో వాహనం అదుపు తప్పటంతో కుటుంబ సభ్యులు కిందపడ్డారు. ఈ క్రమంలో భార్య, పిల్లలకు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకముందే జాగ్రత్త పడాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

షరామామూలే

చాలా ప్రాంతాలలో ఈ సంఘటనలు షరామామూలుగా కనిపిస్తున్నాయి. ఏమాత్రం వాహనం అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆకతాయిలపైకి వెళ్ళిన ప్రమాదాల స్థాయి తీవ్రంగా ఉంటుంది.

అక్రమ వసూళ్లు చేస్తే చర్యలు

చందాల పేరిట రహదారికి అడ్డంగా నిలబడి వాహనదారుల దగ్గర వినాయక చందాలు వసూలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బంది కల్గించే పనులు చేస్తే ఉపేక్షించం.

ఎస్సై, బాల వెంకటరమణ

'కేసీఆర్, మోదీలు మూల్యం చెల్లించుకోకతప్పదు'

అలంపూర్: వచ్చే 2019 ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోదీ, సీఎం కేసీఆర్‌లు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అలంపూర్ కాంగ్రెస్ తాలుకా యూత్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు అన్నారు. ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా అలంపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితులను సీఎం చేస్తానని, మూడెకరాల భూమిని దళితులకు ఇస్తానని మాయమాటలు చెప్పి, సీఎం పీఠాన్ని ఎక్కి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూలు పార్లమెంటు సభ్యుడు అడ్డాకుల రాము, తాలుకా యూత్ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ఇటిక్యాల మండల అధ్యక్షుడు రవి, పరశురాముడు, బుచ్చన్న, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్షలు



పరీక్షలు రాస్తున్న వయోజనులు

రాజోలి: రాజోలి మండలంలోని మాన్‌దొడ్డి గ్రామంలో నిరక్షరాస్యులైన వయోజనులకు ఆదివారం ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 25 మంది మహిళలకు ప్రాథమిక పాఠశాల వద్ద పరీక్షలు నిర్వహించాలి. ఈ పరీక్ష ద్వారా నిరక్షరాస్యులైన వయోజనుల్లో చదు వు ఎంత మేరకు వచ్చిందనే విషయాన్ని తెలుసుకోవచ్చని గ్రామ కోఆర్డినేటర్ జగదీష్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు నర్సింహులు గౌడు, యంగ్ ఇండియా యువజన సంఘం సభ్యులు ఖలీల్, గోపి, సుధాకర్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

మానవపాడులో

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సాక్షరభారత్ జాతీయ సార్వత్రిక పరీక్షలు నిర్వహించినట్లు మండల కోఆర్డినేటర్ మహేష్ తెలిపారు. ప్రస్తుతం ఈ పరీక్షలో అక్షర బోధినిలో విద్యనభ్యసించేవారు పాల్గొన్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 1250 కి గాను 820 మంది అభ్యసకులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారికి మూడవ తరగతికి సమానమైన అర్హత ధృవపత్రం అందజేయనున్నట్లు మహేష్ తెలిపారు. ఈ పత్రం 7, 10, ఇంటర్ ఓపెన్ స్కూల్ తరగతులలో ప్రవేశానికి అవకాశం ఉంటుందన్నారు.

అలంపూర్‌లో

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం వయోజనులకు సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. సార్వత్రిక విద్యాకేంద్రంలో విద్యనభ్యసిస్తున్న మహిళలు ఈ పరీక్షలు రాసినట్లు మండల వారు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా అర్హత సాధించిన వయోజనులకు విద్యార్హత ధృవపత్రం అందించడం జరుగుతుందన్నారు.

రామేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

రాజోలి: శ్రావణమాసం చివరి రోజును పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజోలి పరిధిలోని తుంగభద్ర నది తీరంలో వెలిసిన రామేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు, చిన్నారులు, మహిళలు, వృద్దులు పాల్గొన్నారు.



ఆలయంలోపూజలు చేస్తున్నభక్తులు

● ఇంటర్వ్యూ

రైతులు తప్పనిసరిగా బిల్లులు పొందాలి

వ్యవసాయ విస్తరణాధికారి అరుణ



ఇటిక్యాల రూరల్: రైతులు తమ పంట తెగుళ్ల కోసం క్రిమీసంహారక మందులు, ఎరువులు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా దుకాణ డీలర్ల దగ్గర సంబంధిత బిల్లులు పొందాలని వ్యవసాయ విస్తరణాధికారి అరుణ తెలిపారు.

మీ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి ?

మా పరిధిలో ధర్మవరం, వేముల, వల్లూరు, పుటాన్‌దొడ్డి గ్రామాలున్నాయి.

రైతులకు ఎలాంటి సూచనలు చేస్తున్నారు ?

రైతులకు తాము అందుబాటులో ఉంటాం. పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. తెగుళ్లను గుర్తించి సంబంధిత మందులను సూచిస్తాం.

అధిక దిగుబడుల కోసం ఎలాంటి సూచనలు రైతులకు ఇస్తున్నారు ?

పంటలలో అధిక దిగుబడులు రావడానికి పంటకు సకాలంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలి. సేంద్రియ ఎరువులు వాడితేనే అధిక దిగుబడులు సాధ్యం.

రైతు సమగ్ర సర్వే పూర్తి చేసారా ?

తమ పరిధిలోని అన్ని గ్రామాల్లో సమగ్ర సర్వే పూర్తి చేసి అప్‌లోడ్ చేశాం. అదే విధంగా గ్రామాల్లో కొంతమంది రైతులు లేకపోవడంతో పెండింగులో ఉన్నాయి.

పత్తి పంటపై పిండినల్లి దాడి

మానవపాడు: పత్తిపంటకు పిండినల్లి తెగుళ్ల సోకుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సేద్యం సరిగా చేయకపోవడంతో పంటకు పిండినల్లి ఆశిస్తోందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. సీజన్ ఆరంభంలోనే ఈ తెగుళ్ల రావడంతో రైతుకు పెట్టుబడి ఖర్చులు పెరిగే అవకాశం ఉందని దీని నివారణకు ప్రొఫినోపాస్ పిచికారి చేయాలని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

మాంసం ధరలు

మటన్ కిలో	: రూ.440
చికెన్ స్కిన్ లెస్	: రూ.180
స్కిన్ తో	: రూ.160
నాటుకోడి కిలో	: రూ.350

చేపల ధరలు

దూబొచ్చ కిలో	రూ.130
పొందుగ	రూ.350
బొచ్చ	రూ.300
కొర్రమట్టలు	రూ.400

సినిమా గైడ్




నవరంగ్	: లై
శ్రీనివాస	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి

కూరగాయల ధరలు



టమాట	-50	క్యారెట్	-40
వంకాయ	-30	క్యాప్సికం	-40
చిక్కుడు	-40	దొండకాయ	-40
పచ్చిమిర్చి	-60	దోసకాయ	-30
బెండ	-40	బెనిస్	-50
బీరకాయ	-30	బీట్‌రూట్	-40
కాకర	-30	ఆలుగడ్డ	-30
చోళకాయ	-25	కీరదోస	-30
క్యాబేజీ	-30	ఉల్లి	-35



- పట్టణ శివారులో వెలసిన పలు శిబిరాలు
- రంగులు వేస్తున్న కళాకారులు

ముస్తాబౌతున్న గణనాథులు



గద్వాలటౌన్: సర్వమంగళ ప్రదాత, విఘ్నాలకు అధిపతి గణపతి. వినాయక చవితి రోజున ప్రథమ పూజలందుకునే మహాగణపతి తొమ్మిది రోజుల పాటు పూజించి ఘనంగా నిమజ్జనం చేసి తమ భక్తి ప్రభక్తులు చాటుకునే పండుగ వినాయకచవితి. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు వినాయక చవితిని ఘనంగా జరుపుకుంటారు. ఇలాంటి వినాయకచవితిని వాడవాడన వీధి వీధిన గణేష్ మంటపాలు వేసి తొమ్మిది రోజుల పాటు కొలువు దీరే గణనాథులు రంగులు వేసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ నెల 25న వినాయక చవితి జరగనుంది. గద్వాలతో పాటు చుట్టు గ్రామాలలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన విగ్రహాలను ఊరి చివరలో రాజస్థాన్ కు చెందిన పలువురు తయారు చేస్తున్నారు. విగ్రహాల తయారు చేయడం అయిపోయింది. రంగులు వేయడం మాత్రమే మిగిలింది.

నూతన విధానం విద్యార్థులకు ఉపయుక్తం

- అంబేద్కర్ యూనివర్శిటీ కో-ఆర్డినేటర్ లక్ష్మిప్రసాద్

గద్వాలక్రైం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఛాయిస్ బెస్ట్ క్రెడిట్ (సీబీసీఎస్) విధానం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అంబేద్కర్ యూనివర్శిటీ అధ్యాయన కేంద్రం కో-ఆర్డినేటర్ లక్ష్మిప్రసాద్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అధ్యాయన కేంద్రంలో ఆదివారం అకాడమిక్ కౌన్సిలర్లకు సీబీసీఎస్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం సీబీసీఎస్ విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈవిద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సులో చేరే విద్యార్థులు సీబీసీఎస్ ద్వారానే సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలన్నారు. ఆయా సబ్జెక్టులకు సంబంధించి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ అడ్మిషన్లకు చివరి తేదీ 24

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లకు ఈనెల 24 చివరి తేదీ అని లక్ష్మిప్రసాద్ తెలిపారు. డిగ్రీ, ఎంఏ, ఎం.కాం, ఎంసీఏ, ఎంబీఏ, డిప్లొమా సర్టిఫికేట్ కోర్సులకు సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మిప్రసాద్

అక్షరాస్యత పెంపునకు సమష్టిగా పనిచేద్దాం

- అక్షరాస్యత సెమినార్‌కు హాజరైన బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడ్
- గట్టుకు ప్రత్యేక ప్యాకేజీ, రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని విద్యావంతుల సూచనలు
- పాలకుల నిర్లక్ష్యంతోనే వెనుకబాటు
- రూ.100కోట్ల ప్యాకేజీ ప్రకటించాలి





సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయగౌడు, సెమినార్‌కు హాజరైన ప్రజలు

గట్టు: అక్షరాస్యతలో వెనుకబడిన మండలాన్ని సమష్టికృషితో పనిచేసి ముందుకు తీసుకుపోదామని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఏర్పాటుచేసిన గట్టు మండల అక్షరాస్యత అభివృద్ధిపై మండల విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌కు ఆయనతో పాటు ప్రొఫెసర్ చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. మండలంలోని ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువత, విద్యా వలంటరీలు, విద్యావంతులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు హాజరయ్యారు. గట్టులో అక్షరాస్యత అభివృద్ధిపై వారి అభిప్రాయాలను ఈసెమినార్‌లో వివరించారు. గతపాలకుల కుట్రతో పాటు స్థానిక నేతల నిర్లక్ష్యంతో కూడా మండలం వెనుకబాటుకు గురైందని ఈ సందర్భంగా వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. గట్టు అక్షరాస్యత అభివృద్ధి కోసం రూ.100కోట్లతో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. మండలానికి రవాణా సౌకర్యం కల్పించాలని కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. పేదరికం అధికంగా ఉండడంతో తల్లిదండ్రులు విద్యావంతులు చేయలేకపోతున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ సమైక్యాంధ్రలో అప్పటి సీఎం చంద్రబాబు చదువుకుందాంరా అనే కార్యక్రమం ప్రారంభించినా ఆ కార్యక్రమం కాస్త చదువెందుకురాగా మారిందని, సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అక్షరకిరణం ప్రారంభించగా అక్షర మరణంగా మారిందన్నారు. అరవై ఏళ్లుగా అక్షరాస్యత అభివృద్ధి సాధించడంలో వెనుకబడిపోవడంతో ప్రజలు చేసుకున్న దురదృష్టంగా వివరించారు. అక్షరాస్యతను గట్టెక్కించడానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని, మండలంపై ప్రత్యేకదృష్టి సారించి విద్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. గట్టులో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేయాలని పలువురు విద్యార్థులు బీసీ కమిషన్ సభ్యుడికి విన్నవించారు. తన వంతుగా అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి హాస్టల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా రాష్ట్రంలో 119 గురుకుల పాఠశాలలు, 59 గిరిజన పాఠశాలలు, 202 ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను ఇలా మొత్తం రాష్ట్రంలో 526 ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల ఏర్పాటుచేసి 75వేల మంది విద్యార్థులకు విద్యనందిస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్‌రెడ్డితో పాటు విద్యావంతుల వేదిక కన్వీనర్ రాజుసాగర్, నడిగడ్డ సోషల్ ఫోరం అధ్యక్షుడు పాల్వాయిలక్ష్మీనారాయణ, రామునాయుడు, కమ్మరిరమేష్, సీఆర్‌పి రమేష్‌గౌడుతో పాటు వివిధ గ్రామాల యువకులు హాజరయ్యారు

నేడు గద్వాలలో
నందికోల సేవ

గద్వాలటౌన్: పట్టణంలోని రాయచూరు మఠం శివాలయం వద్ద శ్రావణ చివరి సోమవారంను పురస్కరించుకుని సాయంత్రం 5గంటలకు అభిషేక పూజ కార్యక్రమం, బిందె సేవ, నందికోళ్ల సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మఠం ఉమాపతయ్య, మఠం చంద్రశేఖరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి మంగళహరతి, ప్రసాద వితరణ అనంతరం నందికోల సేవ ఉంటుందన్నారు. భక్తులు అధికసంఖ్యలో హాజరు కావాలని ఈసందర్భంగా వారు కోరారు.

కబడ్డీ జిల్లా
జట్ల ఎంపిక

గద్వాలక్రైం: బీజేవైఎం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టును ఆదివారం ఎంపిక చేసినట్లు కబడ్డీ అసోసియేషన్ సెక్రటరి అబ్రహం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలో పన్నెండు మండలాల ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేస్తామన్నారు. ఈక్రీడాకారులను ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుల్లయ్య మాట్లాడుతూ ఉత్తమ క్రీడాకారులకు ఎంపికైన వారు జిల్లాకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈకోణంలోనే సెక్రటరీ అబ్రహం వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, రజినీకాంత్, కృష్ణయ్య, చందు, తిరుపతి, కరాటే నర్సింహ, రాము తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు
పండ్లు పంపిణీ

గద్వాలక్రైం: వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా పేరెంట్స్ ఆర్గనైజేషన్ స్టూడెంట్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బస్టాండ్, రైల్వే స్టేషన్ లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజ్, పట్టణ అధ్యక్షుడు సిరాజ్, సభ్యులు రవి, మహేష్, ఆదిమ్, అన్వర్, విక్రం తదితరులు పాల్గొన్నారు.



బోసిపోయిన జూరాల ప్రధాన గేటు

ఇక్కడ వెలవెల అక్కడ కళకళ

- ఆల్మట్టిలో పూర్తి స్థాయిలో నీరు
- ఆహ్లాదాన్ని పంచుతున్న పార్కు
- జూరాలకు కనిపించని వరద
- పెండింగ్‌లో పార్కు నిర్మాణ ప్రతిపాదనలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

● ఆంధ్రజ్యోతి, గద్వాల

కర్ణాటకలో ఆల్మట్టి డ్యాం నీటితో కళకళలాడుతుండగా ఇక్కడ ఉన్న జూరాలకు మాత్రం చుక్క నీరు విడుదల చేయడం లేదు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. జూరాల ప్రాజెక్టు కింద ఉన్న రైతాంగం సాగు నీటి కోసం, సందర్శకులు ఆహ్లాదం కోసం ఎదురు చూపులకే పరిమితం కావాల్సి వస్తోంది. జూరాల ప్రాజెక్టు కింద ఐదున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాలి. కానీ ప్రాజెక్టు నిండకపోవడం వల్ల చాలా సార్లు రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోయిన సందర్భాలు ఉన్నాయి. జూరాల ప్రాజెక్టు వద్ద పర్యాటకుల కోసం పార్కుల ఏర్పాటు చేయాల్సి ఉన్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఆల్మట్టి వద్ద ఉన్న పార్కును చూస్తే బృందావన్‌ గార్డెన్‌ను తలపిస్తోంది. అక్కడ పరిస్థితి అలా ఉంటే ఇక్కడ మాత్రం నీళ్ల లేక, పర్యాటకులకు సరైన సౌకర్యాలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

● పురిటిలోనే ప్రతిపాదనలు

జూరాల ప్రాజెక్టు వద్ద పార్కు నిర్మాణానికి 2008లో 25 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. పార్కు నిర్మాణానికి రూ.11.50 కోట్ల నిధులు కూడా కేటాయించారు. జూరాల ప్రాజెక్టు కుడి కాలువ కింద 13 ఎకరాల్లో, ఎడమ కాలువ కింద 12 ఎకరాల్లో పార్కు నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు పంపారు. ఇందుకుగాను కుడి కాలువ కింద 13 ఎకరాలు, ఎడమకాలువ కింద 12 ఎకరాల స్థలాన్ని ఇచ్చారు. 2008లో టెండర్ల ప్రక్రియ సమయంలో ఏం జరిగిందో తెలియదు కాని అప్పటి నుంచి ఇప్పటి వరకు జూరాల ప్రాజెక్టు కింద పార్కు నిర్మాణానికి నోచుకోవడం లేదు. టూరిజం శాఖ కూడా ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి వచ్చి పరిశీలించిన పాపానలేదు.

● బృందావన్‌ గార్డెన్‌ను తలపిస్తున్న ఆల్మట్టి పార్కు

ఇదే కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి డ్యాం కింద సుమారు వంద ఎకరాల్లో పార్కులు, నీటి ఫౌంటెన్‌లు, బోటింగ్‌లు, అద్భుతమైన కట్టడాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆల్మట్టి ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందడంతో నిత్యం వేలాది మంది సందర్శిస్తున్నారు. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధ తెలంగాణ ప్రభుత్వం కూడా తీసుకుంటే జూరాల సందర్శకులకు ఆహ్లాదం అందించవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

టూరిజం శాఖకు బదిలీ చేశారు

- ఖగేందర్, జూరాల చీఫ్ ఇంజనీర్

గతంలో జూరాల కింద పార్కు నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేశారు. అవసరమైన నిధులు కూడా కేటాయించారు. అప్పట్లో ఏం జరిగిందో తెలియదు కాని ప్రస్తుతం ఈ స్థలాన్ని టూరిజం శాఖ అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారు. ఈ విషయంపై మరోసారి పరిశీలన జరిపి పార్కు నిర్మాణానికి కృషి చేస్తాం.



ఆల్మట్టిలో నిండుగా ఉన్న నీరు

పాములతో.. పారాహుషార్

● ఉసురు తీస్తున్న విష సర్పాలు

- వనపర్తి జిల్లాలో 20 రోజుల్లో ఐదుగురి మృతి
- ఇళ్లల్లోకి పాములు చొరబడకుండా జాగ్రత్తలు
- పంట పొలాలకు వెళ్లే రైతులు అప్రమత్తం
- పాముకాటు వేసిన వెంటనే ప్రథమ చికిత్స ముఖ్యం
- నాటు వైద్యులను ఆశ్రయించవద్దు..





మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ(10), మహేష్(8) ఆదివారం పాముకాటుతో మృతి చెందడంతో.. రోదిస్తున్న కుటుంబ సభ్యులు

జాగ్రత్తలు పాటిస్తే ప్రాణహాని ఉండదు....



- డాక్టర్ సదాశివయ్య, వృక్ష శాస్త్ర అధ్యాపకుడు

కాటేసిన పామును గుర్తిస్తే సగం ప్రమాదం తప్పినట్లే. విషసర్పం కాటేస్తే నాటు వైద్యులు మంత్రగాళ్ల వద్దకు వెళ్లకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్తే ప్రాణహాని ఉండదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి విష సర్పాల ముప్పు ఎక్కువగా ఉంటుంది. అందుకోసం వారు ఇంటి పరిసరాలలో ఎలాంటి చెత్తచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పడుకొనే ముందు ఇంట్లోకి విషసర్పాలు ప్రవేశించకుండా ఎక్కడైనా రంధ్రాలు ఉంటే గుడ్డలతో మూసి వేయాలి. ఒకవేళ పాముకాటుకు గురైతే ఆ పైభాగంలో గుడ్డతో కట్టి ఆందోళన చెందకుండా వైద్యున్ని సంప్రదించాలి.

వానకాలం వచ్చిందంటే చాలు ఎక్కడ ఉన్న పాములన్ని బయటికి వచ్చి సంచరిస్తుంటాయి. వీటిలో విష సర్పాలు కొన్నే ఉన్నా అవి కాటు వేస్తే ఏ మాత్రం అలసత్వం వహించినా ప్రాణాలు గాలిలో కలుస్తాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారు వ్యవసాయ పనులు చేసే రైతులు ఎక్కువగా పాము కాటుకు గురవుతున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 21 జాతుల పాములు ఉండగా.. గతంలో పరిశోధకులు గుర్తించారు. అయితే వీటిలో మన ప్రాంతంలో సంచరించే విషసర్పాలలో ఎక్కువగా నాగు పాము, కట్లపాములు కాగా అక్కడక్కడా రక్తపింజరి కనిపిస్తుంటాయి. ఈ మూడు సర్పాల వల్లే ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది. ఇవి కాక విషరహిత సర్పాలైన జర్రిపోతులు ఎక్కువగా కనిపించినా వాటి వల్ల ప్రాణహాని తలెత్తదు.

● వనపర్తి

20 రోజుల్లో అయిదుగురి బలి...

వనపర్తి జిల్లాలో గడిచిన 20 రోజులలో అయిదు మంది పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 1వ తేదిన మదనాపురం మండల కేంద్రానికి చెందిన మద్దిలేటి (32) ఇంట్లో నిద్రిస్తుండగా పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. అలాగే కొత్తకోట మండలం రామనంతపురం గ్రామానికి చెందిన ఫాతిమా(35) ఆమె కుమారుడు చోటు(7) ఈనెల 8వ తేదిన పాముకాటుకు గురయ్యారు. చోటు అదే రోజు మృతి చెందగా ఫాతిమా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తర్వాత మరణించింది. ఒక మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ(10), మహేష్(8) ఇద్దరు సోదరులు ఆదివారం తెల్లవారుజామున పాముకాటుకు గురై మృత్యువాత పడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు బాలురు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఇలా 20 రోజుల్లో అయిదు మంది పాముకాటుతో మృతి చెందడం జిల్లావాసులందరికి బాధ పెడుతోంది. పాముకాటుకు గురి కాకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా పాములు, పొలం గట్టు, కాల్వల పక్కన, పశువుల పాకలు, పొదలు, గడ్డివాములు, పాడుపడ్డ ఇళ్లు, ఇంటి ఆవరణలో నిల్వ ఉంచుకున్న వంట చెరుకు కట్టెలు, పెంటదిబ్బల్లో సంచరిస్తుంటాయి. ఇక పూరిగుడిసెల్లో సైతం పైకి ఎగబాకుతుంటాయి. రాత్రి సమయాల్లో ఎలుకలు, బల్లులు, తొండలు వంటి వాటిని ఆహారంగా తీసుకోవడానికి సంచరిస్తుంటాయి.



ఈ కింది జాగ్రత్తలు పాటించాలి...

- పాముకాటుకు గురి కాకుండా ఉండాలంటే రాత్రి సమయాల్లో నడిచేటప్పుడు తప్పని సరిగా చెప్పులు వేసుకోవాలి. టార్చిలైటు ఉపయోగించాలి.
- పొలాల్లో నడిచేటప్పుడు శరీరం మొత్తం కప్పి ఉంచే దుస్తులను ధరించాలి. చేతికర్రను ఉపయోగించాలి.
- పడుకొనే ముందు పరుపులు, దుప్పట్లు, చాపలు బాగా విదిలించి వేసుకోవాలి. ఆరుబయట నిద్రించరాదు.
- పాములు ఇళ్లలోకి రాకుండా ఉండాలంటే చెత్తాచెదారం. పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి. ఇంటి ఆవరణలో పెరటి చెట్లు ఉంటే వాటి కింద ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.
- పడుకొనేటప్పుడు కిటికీలు, తలుపులు సందు లేకుండా పూర్తిగా మూసి వేయాలి.
- స్నానపు గదులు లేదా పడక గది నుంచి వెలుపలికి నీరు పోవడానికి రంధ్రాలు ఉంటే గుడ్డలతో మూసెయ్యాలి. పునాదులకు, గోడలకు రంధ్రాలు లేకుండా చూసుకోవాలి. కోళ్లను పెంచుకుంటే పాములు రాకుండా నివారించవచ్చు.

కాటేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

పాముకాటుకు గురైనప్పుడు కాట్లను బట్టి ఏ పాము కరిచిందో గుర్తు పట్టొచ్చు. విషరహిత పాములు కరిస్తే రెండు లేదా నాలుగు వరసల్లో కాట్లు పడతాయి. విషమున్న పాముకరిస్తే ఈ వరుసలతో పాటు పైన రెండు పెద్ద కాట్లు కనిపిస్తాయి. అర్ధ విష సర్పాల కాట్లు విషరహిత పాములను పోలి ఉంటాయి.

- కాటు వేసిన చోట బ్లేడుతో కోయడం, సూదులతో గుచ్చడం, రక్తాన్ని పీల్చడం వంటివి చేయరాదు.
- కాటు పైభాగాన తాడుతో మరి బిగితుగా కాకుండా ఓ మాదిరిగి కట్టుకట్టాలి.
- పాముకాటుకు గురైన వ్యక్తులు నడవడం, పరిగెత్తడం, పెద్దగా అరవడం, ఏడవడం మత్తు పానీయాలు సేవించడం చేయరాదు.
- ఎట్టిపరిస్థితుల్లోనూ మంత్రగాళ్ల దగ్గరకు వెళ్లరాదు. నాటు మందులు ఉపయోగించరాదు.
- వీలైనంత త్వరగా వాహనంలో సమీపంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలి.

అంతా.. అయోమయం

- నేటి నుంచి ప్రథమ సంవత్సరం మెడికల్ తరగతులు ప్రారంభం
- పూర్తికాని వసతి గృహ భవన నిర్మాణాలు
- విద్యార్థుల్లో ఆందోళన
- మల్లగుల్లాలు పడుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారులు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సోమవారం నుంచి ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి. కానీ వారికి వసతి గృహాల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. దాంతో అవి పూర్తయ్యే వరకు విద్యార్థులకు ఇబ్బందులు తప్పేలా లేవు. జిల్లాలో మెడికల్ కళాశాల గత ఏడాది ప్రారంభమైంది. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నారు. కొత్తగా ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈనెల 5న కౌన్సెలింగ్ నిర్వహించారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో విద్యార్థులు మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఎంపిక చేసుకున్నారు. మొత్తం 132 మంది కళాశాలను ఆప్షన్‌ పెట్టుకొని ఇక్కడ జాయిన్‌ అయ్యారు. అందులో ముగ్గురు విద్యార్థులు నాన్‌ లోకల్ కింద ఆంధ్ర కళాశాలకు వెళ్లిపోయారు. దీంతో మూడు సీట్లు ఖాళీ అయ్యాయి. ఆ తర్వాత మరికొంత మంది స్లైడింగ్‌లో రావడం, వెళ్లిపోవడం చేస్తున్నారు. మొత్తంగా ఆగష్టు 30 నాటికి ఈ కౌన్సెలింగ్ ఉండడంతో మిగిలిన సీట్లు కూడా భర్తీ అయ్యే అవకాశం ఉంది. ఇక్కడ 150 సీట్లు ఉన్నాయి.

నేటి నుంచి తరగతులు ప్రారంభం

గతేడాది ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 17 నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. దీంతో వాళ్ల ద్వితీయ సంవత్సరంలోకి వెళ్తారు. కొత్తగా ప్రథమ సంవత్సరంలోకి ప్రవేశాలు పొందిన వారికి నేటి నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. మొదటి 10 రోజులు ఓరియెంటేషన్‌ తరగతులను నిర్వహించనున్నారు. ఆ తర్వాత థియరీ తరగతులు ప్రారంభం అవుతాయి. వీళ్లంతా ఇక్కడే ఉండి తరగతులకు హాజరు కావలసి ఉంటుంది.

పూర్తికాని వసతి గృహ నిర్మాణాలు

రెండో బ్యాచ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం కావడంతో ఖచ్చితంగా వారు ఉండేందుకు వసతి గృహాలు అవసరం. కానీ కళాశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న హాస్టల్ నిర్మాణం ఇంకా పూర్తికాలేదు. ప్రస్తుతం ప్లాస్టింగ్ పనులు కొనసాగుతున్నాయి. వాస్తవానికి నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టరుకు సెప్టెంబర్, అక్టోబర్ వరకు భవనాలు పూర్తిచేసి అప్పగించాలని అగ్రిమెంట్‌లో ఉంది. అంతలోపే విద్యార్థులు వచ్చేశారు. దాంతో 150 మంది విద్యార్థులకు ఈ రెండు నెలలు కష్టాలు తప్పేలా లేవు. కనీసం బయట హాస్టల్ లోనైనా ఉందామంటే అంతమందికి సరిపడ హాస్టళ్లు కూడా జిల్లా కేంద్రంలో లేవు. అంతేకాకుండా విద్యార్థులు కళాశాలకు రావడానికి కూడా రవాణా సౌకర్యం భారంగానే అవుతుంది. ఈనేపథ్యంలో మెడికల్ కళాశాల అధికారులు ఏం నిర్ణయం తీసుకుంటారోననే ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి.

మల్లగుల్లాలు పడుతున్న అధికారులు

ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఎక్కడ వసతి కల్పించాలి? వారికి ఇబ్బందులు కలగకుండా ఎలా చూడాలనే దానిపై మెడికల్ కళాశాల అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రస్తుతం ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థుల హాస్టల్‌లోనైనా ఉంచుదామంటే వారికి సెప్టెంబర్ చివరి వరకు పరీక్షలు ఉన్నాయి. అప్పటి వరకు ఎక్కడైనా హాస్టల్‌లో ఉంచుదామంటే అందుకు సంబంధించిన అద్దె చెల్లించడం, మెస్, రవాణా వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉంది. ఏది ఏమైనా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత మెడికల్ కళాశాల అధికారులపై ఉంది.

బయట హాస్టల్ తీసుకోవలసిందే

ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వసతి గృహ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్టరుపై ఒత్తిడి తెస్తున్నాం. ఈ నెల రోజులు కొంత ఇబ్బందులు ఉంటాయి. వారే స్వంతంగా బయటి హాస్టల్ తీసుకోవాల్సిందే. కొంతమంది జిల్లా కేంద్రానికి చెందినవారు ఉండడంతో వారి బంధువుల వద్ద సర్దుబాటు చేసుకునే అవకాశం ఉంది. ఈనెలాఖరు నాటికి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తాం.

- డా. సునందిని, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్



వెన్నచేడ్‌లో సీసీరోడ్లు వేస్తున్న దృశ్యం(ఫైల్)

రెండ్రోజులన్నారు.. నెలలైనా ఇవ్వడం లేదు

- సీసీ రోడ్ల బిల్లుల బకాయిలపై బావురుమంటున్న నేతలు
- 1,520 పనులకు రూ.400 కోట్ల నిధులు మంజూరు
- 80 శాతం ఉపాధి, 20 శాతం ఎమ్మెల్యేల డబ్బులతో నిర్మాణం
- జిల్లాలో వందల కోట్ల బకాయిలు
- ఒక్కో చోట ఒక్కో విధంగా మంజూరు

మహబూబ్‌నగర్: ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన సీసీ రోడ్లకు నిధులు రాకపోవడంతో పనులు చేపట్టిన నేతలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లాలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు వేశారు. 80 శాతం ఉపాధి, 20 శాతం ఎమ్మెల్యేల నిధులు కలిపి పనులు చేశారు. జిల్లా వ్యాప్తంగా 1,520 పనులకు గాను రూ.400 కోట్ల నిధులను మంజూరు చేశారు. మార్చి 31 నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉండడంతో అధికారులు వెంటపడి చేయించారు. 31 లోగా చేయకపోతే నిధులు ల్యాప్స్ అవుతాయనడంతో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశారు. కొన్ని గ్రామాల్లో ఇసుక దొరకక పోతే ఎక్కువ ధర వెచ్చించి మరీ తెచ్చారు. వారంలో గడువు ముగుస్తుందనగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేశారు. గ్రామాల్లో సర్పంచ్‌తో పాటు చోటా, మోటా కార్యకర్తలకు తలా కొంత పనులు అప్పగించారు. ఒక్కో గ్రామానికి రూ.10-20 లక్షలు మంజూరవగా, కార్యకర్తలను సంతృప్తి పరిచేందుకు ఒక్కొక్కరికి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల పనులు అప్పగించారు. పనులు చేసిన వెంటనే డబ్బులు వస్తాయని చెప్పడంతో కార్యకర్తలు అప్పులు చేసి మరీ రోడ్లు నిర్మించారు. ఐదు నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయి బిల్లులు రాకపోవడంతో అప్పులకు మిత్తి పెరిగిపోతోందని వాపోతున్నారు. పనులు చేసుకుంటే నాలుగు పైసలు మిగులుతాయనుకున్న కార్యకర్తలు మిత్తి చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారు. డబ్బులు మరో విడత కూడా మంజూరైనట్లు అధికారులు చెబుతున్నా, ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని మండలాల్లో 25 శాతం, మరొకొన్ని మండలాల్లో 50 శాతం బిల్లులు వచ్చాయి. ఒకే మండలంలో ఒక్కో గ్రామంలో ఒకరకంగా బిల్లులు వచ్చాయి. పనులు ముందు పూర్తి చేసిన వారికంటే వెనుక పూర్తి చేసిన వారికి బిల్లులు రావడం గమనార్హం.

డబ్బులు సకాలంలో ఇవ్వాలి

- నర్సింహులు, సిద్దోటంసర్పంచు, నవాబ్‌పేట



గ్రామాల్లో అభివృద్ధి పేరుతో కాలనీల్లో సీసీరోడ్లు వేయడం సంతోషంగా ఉంది. కానీ వీటికి సంబంధించిన డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సీసీరోడ్లకు సంబంధించిన పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి. నెలలు గడుస్తున్నా డబ్బులు రాకపోవడంతో వడ్డీలు కట్టలేకపోతున్నాం.

వడ్డీలు కట్టలేకపోతున్నాం

- లక్ష్మీనర్సింహ్మారాజు, కొల్లూరు



ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన సీసీరోడ్ల నిర్మాణాలు పూర్తై ఆరు నెలలు గడుస్తున్నా డబ్బులు పూర్తిస్థాయిలో రాలేదు. దీని వల్ల లక్షలాది రూపాయలకు నెల నెల వడ్డీలు కట్టలేకపోతున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి. లేదంటే కాంట్రాక్టర్లకు అప్పులే మిగులుతాయి. నిధుల విడుదల సమస్య ఎక్కడ ఉందో గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి.

నెలల గడుస్తున్న బిల్లులు రావడం లేదు

గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల మంజూరు చేసిన సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తయినా డబ్బులు ఇంకా మంజూరు చేయడం లేదు. లక్షల రూపాయలు వడ్డీలకు తెచ్చి, పనులు చేశాం. 50 శాతం మాత్రమే డబ్బులు వచ్చాయి. మిగతావి రాలేదు. ఏం చేయాలో అర్థం కావడం లేదు.

- మక్సూద్, యన్మనగండ్ల

30 శాతమే వచ్చింది



గ్రామంలో అందరం కలిసి రూ.15 లక్షల పనులు చేశాం. ఇప్పటివరకు కేవలం రూ.5 లక్షలు మాత్రమే వచ్చాయి. నిధులు వాపస్ పోతాయని అధికారులు ఒత్తిడి తేవడంతో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశాం. పనిచేసిన రెండ్రోజుల్లో బిల్లులు వస్తాయని చెబితే పూర్తి చేసినం. ఇప్పుడు ఐదునెలలైనా సగం బిల్లులు కూడా చెల్లించలేదు.

- గోపాల్, సర్పంచ్, వెన్నచేడ్

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కాని వేలులో లేను
యతిలో ఉన్నా కాని గతిలో లేను
సందులో ఉన్నా కాని విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంఘై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్ (సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్‌డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్ తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి




దారి కనుక్కోండి



రంగు వేయండి



నవ్వుల్ నవ్వుల్




అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.



చుక్కలు కలపండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. క్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం



మీకు తెలుసా?

ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- రాధిక ఎ/సి - కాప్రా
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా షహెన్‌షా ఎ/సి చింతల్
- మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- లియోనియో - శామీర్‌పేట్
- మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్ - అత్తాపూర్
- కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శ్రీదేవిమాల్ - హన్మకొండ
- ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- రాధిక ఎ/సి - కాప్రా
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా షహెన్‌షా ఎ/సి చింతల్
- మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- లియోనియో - శామీర్‌పేట్
- మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్ - అత్తాపూర్
- కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శ్రీదేవిమాల్ - హన్మకొండ
- ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

తారకరామా 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట్
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ ఎ/సి - ఆర్.సి.పురం
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

- ALANKAR అలంకార్ - లంగర్‌హౌజ్
- సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్
- INDIRA CINEMAS రామకృష్ణ - అబిడ్స్
- సూపర్ ఎ/సి - బాలాపూర్
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
- రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
- శ్రీరామా - బహదుర్‌పుర
- సాయిరంగా - మియాపూర్
- వైజయంతి - నాచారం
- BR హైటెక్ - మాదాపూర్
- విమల్ ఎ/సి - బాలానగర్
- శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
- SVC ఈశ్వర్ - అత్తాపూర్
- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
- సంతోష్ - ఇబ్రహీంపట్నం
- రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
- శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్

మరియు మీ అభిమాన థియేటర్లలో KFC ENTERTAINMENT

విజయవంతమైన 2వ వారం



ASIAN LAKSHMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35


శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట
11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం
11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్
11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్
11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్
11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక
11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్
11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ
11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్
11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
BIG Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INIARA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి
11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్
1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్
10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ
10.20,3.05,8.00,10.20

సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి
11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్
11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి
12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట
11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్
12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్
5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
11.00AM & 10.25PM

సినీటౌన్ ఎ/సి - మియాపూర్
11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్
11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్
11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట
2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్
11.30,2.30,6.15,9.15

శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న
బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Big Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Big Cinemas లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	S2 ఎస్2 సినిమాస్ - వరంగల్
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR మాదాపూర్ - 1.40,10.40
PVR బంజారాహిల్స్ - 10.50,4.10
PVR పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR 11.05,4.20,7.30,10.45
INOX ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
Big Cinemas అమీర్‌పేట్ - 4.20,10.20
Big Cinemas శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
S2 - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట
11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్
11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్
11.15,6.15 PM
షా - హెచ్ఎంటి చింతల్
2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్
11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా
11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

గెలాక్సి ఎ/సి - టోలిచౌకి
11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్
11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్
11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్
11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి
11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం
11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర
11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

తొమ్మిదేళ్ల తర్వాత గోల్డ్ కప్ పోటీలకు

జిల్లా నుంచి ప్రాతినిధ్యం

- మొహినుద్దౌలా గోల్డ్ జిల్లా క్రికెట్ క్రీడాకారుల ఎంపిక
- ఎంపికైన షాఖీర్‌ఖాన్ , ఖయ్యూంలకు మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో అభినందన



గోల్డ్ కప్ పోటీలకు ఎంపికైన షాఖీర్‌ఖాన్ , ఎండీ ఖయ్యూంలను అభినందిస్తున్న హెచ్ సీఏ కార్యదర్శి రాజశేఖర్

మహబూబ్‌నగర్ క్రీడలు :హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆల్‌ఇండియా కోరమాండల్ కింగ్ మొహినుద్దౌలా గోల్డ్ కప్ పోటీలు ఈ నెల 22నుంచి 31వరకు నిర్వహించనున్నారని, ఈ సిరీస్‌లో తెలంగాణ కాంపైయిండ్ జట్టు తరపున ఆడేందుకు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంపికైన షాకీరఖాన్ , ఎండీ ఖయ్యూంలను పూలమాల, శాలువాలతో అభినందించి బ్యాట్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం ఈ పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఇన్నేళ్లకు మళ్లీ గోల్డ్ కప్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. వీరిద్దరు మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ మ్యాచ్ లో 100 పరుగులు చేసిన, 5 వికెట్లు తీసి ప్రతిభ కనర్చిన డీహెచ్ సీఏ మంచి గుర్తింపు వస్తుందని వెల్లడించారు. ఉపాధ్యాయులు ఉదేశ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్, సలహాదారు టి.సురేష్‌కుమార్‌లు మాట్లాడుతూ క్రికెట్ టోర్నీలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఇందుకు సంబందించి పది జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని వెల్లడించారు. గ్రూప్ (ఏ) తరపున జిల్లా క్రికెట్ క్రీడాకారులు ఆడుతారని తెలిపారు. ఈ నెల 22 నుంచి 31 వరకు ఈ మ్యాచ్ లు జరుగుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో కోచ్ లు అబ్దుల్లా, కిష్టయ్య, మన్నన్ లతోపాటు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.



క్యూలైన్లలో నిలబడ్డ భక్తులు

ఆలయాల్లో భక్తుల రద్దీ

- ప్రత్యేక పూజలు
- వర్షం కురుస్తున్నా క్యూలైన్లలో భక్తులు

అలంపూర్: ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ జోగుళాంబదేవి, బాల బ్రహ్మేశ్వర స్వామివార్లను భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వర్షం పడుతున్నా లెక్కచేయకుండా గంటల తరబడి క్యూలైనులో నిలబడి దర్శనం చేసుకున్నారు. భక్తుల సంఖ్యను అంచనా వేసిన ఆలయ అధికారులు



ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న దంపతులు

వారికి కావాల్సిన వసతులను కల్పించారు.

కుంకు మార్చనలో మహిళలు

జోగుళాంబదేవి అమ్మవారి ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలతో పాటు మహిళలు, దంపతులు కుంకుమార్చనలో పాల్గొన్నారు. అమ్మవారికి సహస్రనామార్చన అభిషేకంగా కుంకుమార్చనలు చేశారు. అదే విధంగా బాలబ్రహ్మేశ్వరస్వామి వారి ఆలయంలో భక్తులు అభిషేకాలు, విశిష్టపూజ కార్యక్రమాలు నిర్వహించారు.

అమ్మవారి సన్నిధిలో..

ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ శ్రీజోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలను కర్నూలు ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బసిరెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం ఆలయాన్ని చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ విశిష్టతలను వివరించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని నెమలి మృతి

- పొదల్లో పడేసి పారిపోయిన వాహనదారుడు

ఆంధ్రజ్యోతి, గద్వాల: గద్వాల మండలం సంగాల సమీపంలో గుర్తు తెలియని వాహనం ఒక మయూరాన్ని (నెమలి)ని ఢీ కొట్టడంతో మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం ఆదివారం ఉదయం డీసీఎం వ్యాన్ నెమలిని ఢీ కొట్టింది. అది మృతి చెందడంతో ఆ నెమలిని తీసి సంబంధిత డ్రైవర్ పొదల్లో పడవేసి పరారయ్యాడు. ఈవిషయం స్థానికులు ఆంధ్రజ్యోతికి సమాచారం ఇచ్చారు. పోలీసులకు స్థానికులు ఫోన్ చేశారు. వారు రాకపోవడంతో ఫారెస్ట్‌అధికారులకు సమాచారం అందించడంతో వారు మృతి చెందిన నెమలిని తీసుకెళ్లారు.



మృతి చెందిన నెమలి

రాజీవ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే డీకే అరుణ



రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డీకే అరుణ, కాంగ్రెస్ నాయకులు

గద్వాలక్రైం: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై రాజీవ్‌మార్గ్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను ఆమె కొనియాడారు. ప్రతి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ శంకర్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బండల పద్మావతి, కౌన్సిలర్ జయలక్ష్మి, పులి పాటి వెంకటేష్ నాయకులు బండల వెంకట్రాములు, బాబర్, నాగేందర్‌యాదవ్, నెమలికంటి అంజి తదితరులు ఉన్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



సంతకం చేస్తున్న ఎమ్మెల్యే డీకే అరుణ

రాజ్యసభ, పార్లమెంట్‌లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించాలని ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. ఆదివారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండల పద్మావతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి, ఎమ్మెల్యే డీకే అరుణ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు తప్పనిసరిగా 33శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. మహిళ రిజర్వేషన్‌కై సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలన్నారు. అనంతరం ఆమె సంతకం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు జయలక్ష్మీ, మంజుశ్రీ, మహిళ నేతల సత్యవాణి, బుజ్జమ్మ, అనిత తదితరులు ఉన్నారు.

సాగునీటి పథకాలు

జూరాల

ప్రాజెక్టు సామర్థ్యం	:	9.657టీఎంసీలు
ప్రస్తుత నిల్వ	:	6.202టీఎంసీలు
వినియోగించుకునే నీరు	:	2.495టీఎంసీలు
ఇన్‌ఫ్లో	:	2232 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	:	2591 క్యూసెక్కులు
ఎత్తిపోతల పథకాలు		
నెట్టెంపాడు	:	0 క్యూసెక్కులు
భీమా లిఫ్ట్-1	:	0 క్యూసెక్కులు
కోయిల్‌సాగర్	:	0 క్యూసెక్కులు
జూరాల కుడి కాలువ	:	980 క్యూసెక్కులు
ఎడమ కాలువ	:	1490 క్యూసెక్కులు
సమాంతర కాలువ	:	0 క్యూసెక్కులు

రేపు ప్రపంచ జానపద దినోత్సవం

అయిజ/ అయిజటౌన్ : జోగుళాంబగద్వాల జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ఈనెల 22న ప్రపంచ జానపద దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు జానపద తెలంగాణ బాష సాంస్కృతిక శాఖ, జిల్లా పౌరసంబంధాల శాఖ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు జిల్లా జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి సంకాపురం తిమ్మప్ప ఒకప్రకటనలో తెలిపారు. అంతరించిపోతున్న జానపద కళలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన చెప్పారు. నడిగడ్డలోని జానపద కళాకారులు అధిక సంఖ్యలో హజరు కావాలని ఆయనకోరారు. కలెక్టర్ రజత్‌కుమార్ షైనీ, డీపీఆర్వో సీతారాం, తెలంగాణ బాషా సంపాదకులు మామిడి హరికృష్ణ, రాష్ట్ర జానపద కళాకారులసంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి లింగన్న హాజరౌతారన్నారు.